# 0102
# TS

C

Total No. of Questions – 16
Total No. of Printed Pages – 4

Regd. No.

## Part - II
## TELUGU, Paper – I
### (Second Language)

Time : 3 Hours] [Max. Marks : 100

గమనిక : ప్రశ్నపత్రము ప్రకారము సమాధానములను వరుస క్రమంలో రాయాలి.

I. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. 1 × 6 = 6

(1) డాసిన చుట్టమా - - - - - - - - దాశరథీ కరుణాపయోనిధీ.

(2) అమ్మా మన్నుదినంగ - - - - - - - - దండింపవే.

II. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో సమాధానము రాయండి. 1 × 6 = 6

(1) జల వ్యవస్థ ధ్వంసమైతే జరిగే పర్యవసానాలు ఎలా ఉంటాయి ?

(2) పరిపాలన సజావుగా సాగాలంటే ఏయే అంశాల మీద దృష్టి సారించాలో వివరించండి.

III. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి 20 పంక్తులలో జవాబు రాయండి. 1 × 6 = 6

(1) తెలంగాణ కవుల దర్శనము పాఠ్యభాగమాధారంగా తెలంగాణ సాహిత్య దృక్పథాన్ని వివరించండి.

(2) ఆనంద్ వ్యక్తిత్వాన్ని తెలపండి.

IV. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి 20 పంక్తులలో సమాధానం రాయండి. 2 × 4 = 8

(1) 'పండగ బట్టలు' లో కథానాయకుని మనోగతాన్ని విశదీకరించండి.

(2) బడి కథలోని సందేశాన్ని సోదాహరణంగా తెలపండి.

(3) 'జైజవాన్' పాత్ర సారాంశాన్ని రాయండి.

(4) సమాధి కథలోని పాత్ర చిత్రణను విశ్లేషించండి.



www.eenadupratibha.net

V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2 × 3 = 6

(1) నెలతుక తలంబ్రాలు పోసె నేర్పుదలిర్పన్.

(2) సంతృప్తి దాని సంస్కృతి.

(3) నోచిన తల్లిదండ్రికి తనూభవుడొక్కడె చాలు.

(4) మంచి వాడీతడెగ్గులు మానరమ్మ.

VI. ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. 2 × 3 = 6

(1) శ్రీకృష్ణుని నోటిని పరీక్షించిన యశోద ఏమి దర్శించెను ?

(2) అత్తవారింటికి వెళ్ళేముందు దేవయానిని తల్లి ఎలా ఓదార్చింది ?

(3) రామప్ప దేవాలయం లోని వివిధ శిల్ప భంగిమలను తెలుపండి.

(4) చెరువు ఔదార్యాన్ని గురించి కవి వర్ణించిన తీరు తెలుపండి.

VII. ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2 × 3 = 6

(1) జీవిత చరిత్ర రచనల్లో శైలి ఎందుకు ముఖ్యమైంది.

(2) వ్యవసాయరంగానికి సుమిత్రాదేవి చేసిన సేవలు వివరించండి.

(3) ఒద్దిరాజు సోదరుల చేతివృత్తి నైపుణ్యాన్ని వివరించండి.

(4) జానపద సాహిత్య విశిష్టతను తెలుపండి.

VIII. ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.

(పాఠ్యాంశ కవులు/రచయితలు) 2 × 3 = 6

(1) డా॥ యన్. గోపికి లభించిన పురస్కారాలు ఏవి ?

(2) కంచెర్ల గోపన్నను గురించి రాయండి.

(3) బిరుదురాజు రామరాజు పరిచయాన్ని రాయండి.

(4) ఇల్లిందల సరస్వతీదేవిని గురించి తెలపండి.

IX. ఈ క్రింది వానిలో ఐదింటికి ఏకపద/వాక్య సమాధానం రాయండి. 5 × 1 = 5

(1) పోతనకు గల బిరుదు ఏమిటి ?

(2) ప్రభుత్వ ఆదాయంలో ఎంత భాగం ఖర్చు చేయాలి ?

(3) పెండ్లికొడుకు కూర్చున్న ముక్కలిపీట దేనితో అలంకరించబడింది ?

(4) దుర్మలత్రయాన్ని ఎలా తొలగించాలి ?

(5) దేవయాని మీదపడిన ముత్యాల తలంబ్రాలను కవి ఏ విధంగా వర్ణించాడు ?

(6) 'అలల పోగుల అల్లిక' దేనితో ఏర్పడింది ?

(7) యశోద ఎందుకు తన్మయత్వం పొందింది ?

(8) రామప్పలోని వనసంపదను తెలుపండి.



www.eenadupratibha.net

X. ఈ క్రింది వానిలో ఐదింటికి ఏకపద/వాక్య సమాధానం రాయండి. $5 \times 1 = 5$

(1) సురవరం ప్రతాపరెడ్డిగారి జన్మస్థలం ఏది ?

(2) సుమిత్రదేవి ఏ పద్ధతిలో వివాహం చేసుకున్నారు ?

(3) ఆనంద్ ఏయే కారణాలచేత ఖవ్వాలీ కచేరికి వెళ్ళాడు ?

(4) వెయ్యి స్తంభాల గుడిని ఎవరు నిర్మించారు ?

(5) మోహినీ విలాసం నాటకాన్ని రాసిందెవరు ?

(6) కాళోజి తెలంగాణీయులగోడు ఎవరికి విన్నవించాడు ?

(7) హాస్యానికి స్థాయి భావం ఏది ?

(8) శకుంతలకు ఆ పేరు ఎట్లా వచ్చింది ?

XI. క్రింది వానిలో ఒకదానికి సమాధానం రాయండి. $1 \times 5 = 5$

(1) నీటి సరఫరా గురించి సంబంధిత అధికారికి లేఖ రాయండి.

(2) కళాశాల వార్షికోత్సవం గురించి స్నేహితునికి లేఖ రాయండి.

XII. ఈ క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి, సంధి పేరు, సూత్రం రాయండి. $4 \times 3 = 12$

(1) సేనాధ్యక్షులు (2) ప్రత్యుద్గతుండు

(3) ఏమిసేయించునో (4) శతైక

(5) పరోపకారం (6) ఇట్లనియె

(7) చెక్కుటద్దంబు (8) అదేమి

XIII. ఈ క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. $4 \times 2 = 8$

(1) దాసునిదాసుడు (2) యథాశక్తి

(3) పుట్టుభోగి (4) చిన్నకుమారుడు

(5) అసాధ్యము (6) మంజులవాణి

(7) పంచలోహాలు (8) ధర్మార్థకామములు

XIV. ఈ క్రింది అంశాలలో ఒకదానిని గురించి వ్యాసం వ్రాయండి. $1 \times 5 = 5$

(1) జాతీయ సమైక్యత

(2) పండుగలు - వాటి ప్రాశస్త్యము

(3) యువతపై ప్రసార సాధనాల ప్రభావం

www.eenadupratibha.net

XV. ఈ క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. 5 × 1 = 5

(1) Love your village.
(2) Health is the basis of success.
(3) Character is the greatest wealth.
(4) Inspiration drives you forward.
(5) We must have equal revenue for all religion.

XVI. క్రింది వ్యాసాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 1 = 5

రుబాయీ ఉర్దూ కవిత. రుబాయీ అనే మాట అరబ్బీ భాషా పదం. దీనిలో నాలుగు పాదాలుంటాయి. అన్ని పాదాలు సమాన మాత్రలతో ఉంటాయి. మూడవ పాదానికి మినహా మిగతా పాదాలకు అంత్యప్రాస వుంటుంది. ప్రపంచ కవితా చరిత్రలో అత్యంత ప్రతిభా మూర్తుల్లో ఒకరైన ఉమర్ ఖయ్యాం పారసీలో గొప్ప రుబాయీలను రాశాడు. రుబాయీలను రాసిన కవులు మన దగ్గర కూడా వున్నారు. ప్రసిద్ధ ఉర్దూ కవి అమ్జద్ హైదరాబాదీ. వీరిలో ఒకరు అమ్జద్ సాబ్. రుబాయీలు మహాకవి దాశరథిని అమితంగా ఆకట్టుకున్నాయి. దాశరథి అమ్జద్ హైదరాబాదీ వద్దకు వెళ్ళి రుబాయీల రచనా శిల్పాన్ని విడమరచి తెలుసుకున్నారు. "తెలుగులో రుబాయీ ప్రక్రియను మొదట ప్రవేశ పెట్టింది నేనే" అన్నారు దాశరథి. వారు ఎన్నో మధురమైన రుబాయీలను రాశారు. ఎక్కడో పుట్టిన రుబాయీకి ఇక్కడ స్థానికత ముద్రను అద్దిన ప్రతిభామూర్తి దాశరథి.

ప్రశ్నలు :

(1) రుబాయీలో ఎన్ని పాదాలుంటాయి ?
(2) రుబాయీ అనే మాట ఏ భాషకు చెందినది ?
(3) పారసీలో అద్భుతమైన రుబాయీలను రాసిన వారెవరు ?
(4) హైదరాబాద్‌లో రుబాయీ రాసిన వారిలో ప్రసిద్ధుడెవరు ?
(5) తెలుగులో రుబాయీలకు ఆద్యుడు ఎవరు ?

www.eenadupratibha.net